# స్వరాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి

- గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
- సీఎం కేసీఆర్ నాయకత్వంలో నెరవేరుతున్న ప్రజల ఆకాంక్షలు
- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- రూ.1కోటి 40 లక్షలతో సిసి రోడ్లు ప్రారంభం



**శామ్, సెప్టెంబర్05(కెరటం ప్రతినిధి)**

స్వరాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి జరుగుతోందని, బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం కల్పిస్తోందని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా పినపాక పట్టి నగర్, మోరంపల్లి బంజర, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ పంచాయతీలలో సుమారు 1కోటి 40 లక్షల రూపాయలతో నిర్మించిన 28 సీసీ రోడ్లను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు. మండల పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకి ప్రజాప్రతినిధులు నాయకులు ఘనంగా శాలువాలతో పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు.



ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ... స్వరాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నారని సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పల్లె ప్రగతితో గ్రామాలు పచ్చదనంగా మారాయి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అమలలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది అన్నారు. గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసి అధిక నిధులు కేటాయిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి పల్లెకు పక్క రోడ్లను నిర్మించాలని సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. గ్రామాలలో ఇంటింటికి మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుతుంది అన్నారు. నియోజవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న పినపాక నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాలలో సైతం అభివృద్ధి ఉరుకులు వేస్తూ పరుగులు పెడుతుంది అన్నారు. ఏ మూలనో చూసిన సీఎం కేసీఆర్ మార్కు అక్కడ కనిపిస్తున్నదని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు గడపగడపకు నాయకులు వెళ్లి తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని సీఎం కేసీఆర్ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.

# కష్టానికి దక్కిన సత్కారం..

- రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుంటి రమాదేవి
- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి చేతుల మీద అవార్డు అందజేత
- ఉపాధ్యాయురాలిగా ఏక్కడ పనిచేసినా తనదైన ముద్ర
- స్నేహపూరిత వాతావరణంలో విద్యార్థులతో మమేకం..
- కొత్తగూడెం కూలి లైన్ ఉపాధ్యాయురాలు గుంటి రమాదేవికి అభినందనల వెల్లువ..



**శామ్, సెప్టెంబర్05(కెరటం ప్రతినిధి)**

తాను 22 ఏండ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో పడిన కష్టానికి తగిన సత్కారం దక్కింది. ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన కొత్తగూడెం కూలి లైన్ ఉపాధ్యాయురాలు గుంటి రమాదేవికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన రాష్ట్రస్థాయ ఉత్తమ ఉపాధ్యాయులుగా కొత్తగూడెంలోని కూలీలైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుంటి రమాదేవికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. ఆమె ఈ వృత్తిలో 22 ఏళ్లుగ కొనసాగుతున్నారు. ఏక్కడ పనిచేసినా తనదైన ముద్ర వేసుకున్నారు. గతంలో ఇదే నియోజకవర్గంలోని బాబు క్యాంప్, బూడదిగడ్డ ఉన్నత పాఠశాలల్లో పనిచేసి విద్యార్థుల సర్వతోము ఖాభివృద్ధికి పాటుపడ్డారు. ఆంగ్ల భాషా బోధనపై ప్రత్యేక దృష్టిసారించారు. స్నేహపూరిత వాతావరణంలో విద్యార్థులతో మసులుకుంటూ వారి అభ్యసన సామర్థ్యాలు, వ్యక్తిత్వ వికాసాలు పెంపొందేలా శ్రద్ధచూపుతున్నారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా యోగా, ధ్యానం, వక్తృత్వం, నృత్యరూపకాలు, విజ్ఞాన ప్రదర్శనలు, స్కౌట్స్–గైడ్స్ విభాగాల్లో తాను పట్టు సాధిస్తూ.. పిల్లలకు శిక్షణ ఇస్తూ ముందుకు సాగుతున్నారు. కూలీలైన్ ప్రధానోపాధ్యాయురాలిగా నాలుగేళ్లుగా దాతల చేయూత, సొంత ఖర్చు లతో పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చుతున్నారు. హెచ్.ఎం గ మిగతా వారికి సరైన మార్గనిర్దేశనంతో ఆదర్శంగా నిలిచారు. సమాజ సేవలో భాగంగా స్థానిక మహిళలకు యోగాలో శిక్షణ ఇస్తున్నారు. కొవిడ్ సమయం లోనూ ప్రజలకు తనవంతు సహకారం అందించి మెప్పు పొందారు. బాలికా విద్యకు కృషిచేసి పలు అవార్డులు సొంతం చేసుకున్నారు. కొత్తగూడెం ఉపాధ్యాయురాలు గుంటి రమాదేవికి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు దక్కడంతో జిల్లా విద్యాశాఖ యంత్రాంగం అభినందనలు తెలిపింది.


## "డయల్ యువర్ ఎస్పీ" కి విశేష స్పందన

### ప్రజల సమస్యలు తెలుసుకున్న జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్




**శామ్, సెప్టెంబర్05(కెరటం ప్రతినిధి)**

జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపీఎస్ డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజల సమస్యలు/ఫిర్యాదులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 17 మంది భాదితులు తమ సమస్యలు/ఫిర్యాదులను తెలుపుకోవడానికి ఎస్పీని సంప్రదించారు. ఇందులో భూ తగాదాలకు సంభందించి 04, వ్యక్తిగత విషయాలకు సంభందించి 09, సాధారణ సమస్యలు 03, చీటింగ్ కేసులకు సంభందించి 01 ఫిర్యాదు/సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వెంటనే సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను తెలుపుకోలేని వారు నేరుగా ఎస్పీ కార్యాలయానికి వచ్చి తమ ఫిర్యాదు/సమస్యను తెలుపుకోవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు.



## సైన్స్ కాన్సెప్ట్‌లలో విద్యార్థులకు నైపుణ్యం పెంపొందించడమే లక్ష్యం

### టాలెంట్‌స్ప్రింట్, జీరోయూఐ భాగస్వామ్యంతో గూగుల్ సపోర్ట్ తో..

**హైదరాబాద్, సెప్టెంబర్05(కెరటం ప్రతినిధి)**

ఇండియా, యూఎస్ఏలోని విద్యార్థులకు సైన్స్ కాన్సెప్ట్‌లలో ఆహ్లాదకరమైన, ఆకర్షణీయమైన రీతిలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి సీ–ఎస్టీఈఎం రూపొందిందని గూగుల్ వీపీ, జీఎం శివ వెంకటరామన్ తెలిపారు. సీ – ఎస్టీఈఎం అనగా కంప్యూటేషనల్ – సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ అన్నారు. టాలెంట్ స్రింట్, జీరో యూఐ భాగస్వామ్యంతో గూగుల్ సపోర్ట్ తో సీ – ఎస్టీఈఎం పైలట్ కోహెూర్ట్ విజయవంతంగా పూర్తయిందన్నారు. ఎస్టీఈఎం సబ్జెక్టులలో నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా విద్యార్థులకు అవసరమైన జ్ఞానాన్ని అందిస్తుందన్నారు. మాస్టర్ ఇన్‌స్ట్రక్టర్‌ల పాఠాలు, టీచింగ్ అసిస్టెంట్‌ల హ్యాండ్ ఆన్ వ్యాయామాలు, జీరో ప్లాట్‌ఫారమ్‌లో ఇంటరాక్టివ్, గేమిఫైడ్ సిమ్యులేషన్‌లతో సహా మూడు దశల బోధన మెరుగైన అభ్యాస ఫలితాలను అందించడానికి అనుసరించబడిందన్నారు. విద్యార్థులు వాస్తవ ప్రపంచం నుంచి విషయాలను నేర్చుకొని అర్థం చేసుకోగలిగేలా ప్రాథమిక దశ నుంచి తార్కిక, విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను అభివృద్ధి చేసే ప్రాముఖ్యతను గుర్తించామన్నారు. ఎస్టీఈఎం పట్ల వారి ఆసక్తిని అన్వేషించడం, విద్యార్థులను ప్రోత్సహించడం కీలకమన్నారు. టెక్ భవిష్యత్తుపై పెట్టుబడి జీరోయూఐతో పాటు ఈ ప్రోగ్రామ్‌ను అందించడానికి టాలెంట్ స్ప్రింట్ తో మా సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా టాలెంట్‌స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో, ఎండీ శాంతాను పాల్ మాట్లాడుతూ విజయవంతమైన టెక్ కెరీర్‌లకు అవసరమైన టూల్స్ ను అందజేయడంలో టాలెంట్‌స్ప్రింట్ ముందుందన్నారు. జీరోయూఐ, గూగుల్ తో మా భాగస్వామ్యం కోడింగ్, గేమిఫికేషన్ ద్వారా ఎస్టీఈఎం భావనలను బోధించే అద్భుతమైన ప్రోగ్రామ్‌ను పరిచయం చేశామన్నారు. సీ – ఎస్టీఈఎం నేర్చుకోవడం ఒక ఆహ్లాదకరమైన, ఆకర్షణీయమైన అనుభవం అన్నారు. ఇది అధిక ప్రభావ సాంకేతిక వృత్తికి మార్గం సుగమం చేస్తుందన్నారు.

